# దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911

## (1911 యొక్క 10వ చట్టము)

(22 మార్చి, 1911)

దేశద్రోహమును పెంపొందించగల, లేక ప్రజల ప్రశాంతతకు భంగము కలిగించగల, బహిరంగ సభలను నివారించుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకైన చట్టము.

దేశద్రోహమును పెంపొందించగల, లేక ప్రజల ప్రశాంతికి భంగము కలిగించగల బహిరంగ సభలను నివారించుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట సముచితమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము బి-భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములకు తప్ప, యావద్భారత దేశమునకు విస్తరించును. కాని రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు అధికార రాజపత్రములో అధిసూచించునట్టి రాజ్యములలో లేక రాజ్య భాగములలో మాత్రమే అమలు కలిగియుండును.

సంగ్రహనామము, విస్తరణ.

2. (1) ప్రభుత్వము అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా, తత్సమయమున ఈ చట్టము అమలులోనున్న ఏదైన ప్రావిన్సు మొత్తమును గాని అందులో ఏదైన భాగమును గాని అధిప్రఖ్యానింపబడిన ప్రాంతముగా ప్రకటించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన అధిసూచన ఆరు మాసముల కంటె ఎక్కువ కాలము అమలులో నుండరాదు; కాని తాను సబబని తలచునట్లు ఆయా సమయములందు అదే ప్రాంతము విషయమున ఏదైన అదనపు అధిసూచనలను చేయుట నుండి ఈ ఉప-పరిచ్ఛేదములోని దేదియు రాజ్య ప్రభుత్వమును నివారించునదిగా భావించరాదు.

అధిప్రఖ్యానించబడిన ప్రాంతము అని అధిసూచించుటకు రాజ్య ప్రభుత్వమునకు అధికారము.

3. (1) ఈ చట్టములో "బహిరంగ సభ" అనగా ప్రజలు లేక ప్రజలలోని ఏదైన వర్గము లేక భాగము హాజరగుటకు వీలున్న సభ అని అర్థము;

(2) ఒక సభ, అది ఏదైన ప్రయివేటు స్థలములో జరుపబడినప్పటికిని మరియు దానికి ప్రవేశము టిక్కెటు ద్వారా గాని అన్యథాగాని పరిమితము చేయబడినప్పటికిని, బహిరంగ సభ అయియుండవచ్చును.

నిర్వచనము.

బహిరంగ సభలకు నోటీసు ఈయవలసి యుండుట.

4. (1) కల్లోలమును లేక ప్రజలలో ఉద్రేకమును కలిగించగల ఏదైన విషయమును మరింతగా కలుగజేయుటకు లేక చర్చించుటకు లేక ఏదైన అట్టి విషయమునకు సంబంధించిన ఏదైన లిఖిత, లేక ముద్రిత విషయమును ప్రదర్శించుటకు లేక పంపిణీ చేయుటకైన బహిరంగ సభ ఏదియు—

(ఎ) అట్టి సభ జరుపు ఉద్దేశమును, అట్టి సభ జరుపు సమయమును, స్థలమును తెలుపుచు ఒక లిఖితపూర్వక నోటీసు కనీసము మూడు దినములు ముందుగా జిల్లా మేజిస్ట్రేటుకు, లేక సందర్భానుసారముగ, పోలీసు కమీషనరుకు ఈయబడిననే తప్ప, లేక

(బి) అట్టి సభ జరుపుటకు, జిల్లా మేజిస్ట్రేటు నుండి లేక సందర్భానుసారముగ, పోలీసు కమీషనరు నుండి లిఖితపూర్వకముగా అనుమతి పొందబడిననే తప్ప,

అధిప్రఖ్యానించబడిన ఏ ప్రాంతములోను జరుపబడరాదు.

రిపోర్టును వ్రాయించుటకు మేజిస్ట్రేటు అధికారము.

(2) జిల్లా మేజిస్ట్రేటు లేక ఈ విషయమై జిల్లా మేజిస్ట్రేటుచే ప్రాధికృతుడైన ఎవరేని మొదటి తరగతి మేజిస్ట్రేటు, అట్టి సభలో కార్యకలాపముల యొక్క రిపోర్టును వ్రాయించుటకై అట్టి సభకు పోజరగుటకు హెడ్ కానిస్టేబుల్ హోదాకు తక్కువ కాని ఒకరు లేక అంతకెక్కువ మంది పోలీసు అధికారులను లేక ఇతర వ్యక్తులను లిఖితపూర్వకమైన ఉత్తరువు ద్వారా పంపవచ్చును.

మినహాయింపు.

(3) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఏదైన శాసనబద్ధమైన లేక ఇతర స్పష్టమైన శాసన ప్రాధికారము క్రింద జరుపబడిన ఏదైన బహిరంగ సభకు లేక ఒక షరీఫుచే ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు లేక రాజ్య ప్రభుత్వముచే సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆ ప్రయోజనమునకై మినహాయింపు చేయబడిన ఏదైన బహిరంగ సభలకు లేక బహిరంగ సభల తరగతికి వర్తించరాదు.

బహిరంగ సభలను నిషేధించు అధికారము.

5. జిల్లా మేజిస్ట్రేటు, లేక సందర్భానుసారముగ, పోలీసు కమీషనరు ఎప్పుడైనను, ఏదైన అధిప్రఖ్యానించబడిన ప్రాంతములు ఏదైన బహిరంగ సభ దేశ ద్రోహమును లేక రాజ్య వ్యతిరేకతను పెంపొందించవచ్చునని లేక ప్రజల ప్రశాంతతకు భంగము కలిగించవచ్చునని అభిప్రాయపడినచో, లిఖితపూర్వక ఉత్తరువు ద్వారా తాను అట్టి సభను నిషేధించవచ్చును. ఆ ఉత్తరువును గూర్చి తక్షణమే బహిరంగమైన నోటీసు ఈయబడవలెను.

శాస్తులు.

6. (1) అధిప్రఖ్యానించబడిన ఏదైన ప్రాంతములో 4వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలకు విరుద్ధముగా జరుపబడిన ఏదైన బహిరంగ సభను ప్రారంభించుటలో లేక జరుపుటతో సంబంధము గల ఏ వ్యక్తియైనను ఆరు మాసముల దాక ఉండగల కారావాసముతోను, లేక జరిమానాతోను, లేక ఈ రెండింటితోను శిక్షింపబడవలెను.

(2) 5వ పరిచ్ఛేదము క్రింద నిషేధించబడిన ఏదైన బహిరంగ సభ, భారత శిక్షా స్మృతి, (1860 లోని 45వ చట్టము), లోని 8వ అధ్యాయము యొక్కయు,